నిజం మా నైజం...!

RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

VASTHAVA TELANGANA DAILY

తెలుగు దినపత్రిక

PUBLISHED FROM: TELANGANA & ANDHRAPRADESH

www.vasthavatelangana.com | ఎడిటర్ : చింతల రామకృష్ణ | సంపుటి: 4 | సంచిక: 356 | శనివారం, 23 మే 2026 | పేజీలు - 8 | వెల : 3/-




## తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు.. పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా..




**హైదరాబాద్: వాస్తవ తెలంగాణ** రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. తల్లిదండ్రులిద్దరూ ఐఏఎస్‌లు అయితే వారి పిల్లలకు రిజర్వేషన్లు అవసరమా అని ప్రశ్నించింది. సామాజికంగా, ఆర్థికంగా ముందుకు వచ్చిన కుటుంబాలు పదే పదే కోటా ప్రయోజనాలు పొందడం అవసరమా అన్న సుప్రీంకోర్టు.. రిజర్వేషన్ల ద్వారా సామాజిక స్థితిలో మార్పు సాధించిన కుటుంబాలు రిజర్వేషన్ వ్యవస్థ నుండి బయటకు రావాలి'అని స్పష్టం చేసిందిరిజర్వేషన్లలో కొనసాగితే ఈడబ్ల్యూఎస్‌కు, క్రిమిలేయర్‌కు తేడా ఏముంటుంది?. ఆ రెండింటి మధ్య తేడా ఉండాల్సిందేనని తెలిపింది. ఓబీసీ క్రిమిలేయర్, రిజర్వేషన్లపై నమోదైన దాఖలైన పిటిషన్లపై సుప్రీంకోర్టు జస్టిస్ బీవీ నాగరత్న,జస్టిస్ ఉజ్జల్ భుయాన్ ధర్మాసనం విచారణ చేపట్టింది. విచారణ సందర్భంగా సుప్రీం కోర్టు ధర్మాసనం రిజర్వేషన్లపై వ్యాఖ్యానించింది.

## ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తాం: హరీశ్‌రావు



**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** అమెరికా పర్యటనలో ఉన్న మాజీ మంత్రి హరీశ్‌రావు కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాగానే ఫ్యూచర్‌సిటీని రద్దు చేస్తామన్నారు. "కేంద్ర పర్యావరణశాఖ ఫార్మాసిటీకే అనుమతిచ్చింది. డీవియేషన్ ఉంటే రైతుల భూములు వెనక్కి ఇవ్వాలని చట్టంలో ఉంది. ఫార్మాసిటీ కంటిన్యూ చేస్తున్నామని రేవంత్ సర్కార్ కోర్టుకు చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం డ్రామా చేస్తోంది. ఫ్యూచర్ సిటీ పేరుతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తోంది. మేం అధికారంలోకి వచ్చాక ఫార్మాసిటీని రీస్టోర్ చేస్తాం" అని హరీశ్ అన్నారు.

## ఎండలు తీవ్రరూపం..23 జిల్లాలకు రెడ్ అలర్ట్




**హైదరాబాద్ : వాస్తవ తెలంగాణ** తెలంగాణలో ఎండలు తీవ్రరూపం దాల్చాయి. పెద్దపల్లిలో గరిష్ఠంగా 46.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. దీంతో పెద్దపల్లి, కరీంనగర్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్, మంచిర్యాల సహా 23 జిల్లాలకు వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. మరో పది జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. వచ్చే 3-4 రోజులు ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు. అత్యవసరం అయితే తప్ప మధ్యాహ్నం బయటకు రావద్దని సూచించారు.

## బద్దం రాంరెడ్డికి ఎమ్మెల్యే సామెల్ నివాళులు



**మోత్కూర్, వాస్తవ తెలంగాణ** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని పద్మశాలి కాలనీకి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బద్దం రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్ శుక్రవారం ఆ కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య,జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షులు పైళ్ళ సోమిరెడ్డి ,జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, సింగిల్ విండో చైర్మన్ పేలంపూడి వెంకటేశ్వర్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్ రెడ్డి,చింతల విజయ్ భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్ గనగాని శైలజ నర్సింహా,నాయకులు బద్దం నాగార్జున్ రెడ్డి,మందుల సురేష్,సుంకిశాల అనిల్,జినుకల కనకయ్య,అవిశెట్టి నాగరాజు, రాజాలు కుటుంబ సభ్యులు బద్ధం శ్రీనివాస్ రెడ్డి, బండారు అరుణ మధుసూదన్ రెడ్డి, వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## కేటగిరీలుగా కార్మికులు అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ గా విభజన




**హైదరాబాద్ :వాస్తవ తెలంగాణ** :కార్మికుల కనీస వేతనాలపై తమ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఇందులో భాగంగా రాష్ట్రంలోని కార్మికులను అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ అనే నాలుగు కేటగిరీలుగా విభజించామని తెలిపారు. తద్వారా మొత్తం కోటి 11 లక్ష?ల మందికి లబ్ది చేకూరనుందని చెప్పారు. జూన్ 1 నుంచి ఈ నిర్ణయం అమలవుతుందని వివరించారు. గురువారం హైదరాబాద్‌లోని సచివాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో కార్మికశాఖ మంత్రి వివేక్ వెంకటస్వామితో కలిసి సీఎం మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కనీస వేతనాల విషయంలో రాష్ట్రంలోని కార్మికులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. అందుకే తమ ప్రభుత్వం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో క్యాబినెట్ సబ్ కమిటీని నియమించిందని గుర్తు చేశారు. ఆ కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుందని వివరించారు. రాష్ట్రంలోని జోన్లను మూడు భాగాలుగా విభజించామని తెలిపారు. జోన్-1లో మున్సిపల్ కార్పొరేషన్లు, జోన్-2లో మున్సిపాలిటీలు, జోన్-3లో గ్రామీణ ప్రాంతాలను తీసుకుని కనీస వేతనాలను నిర్ణయించామని వెల్లడించారు. రాష్ట్ర ఆవిర్భావం తర్వాత మొట్టమొదటిసారిగా కార్మికుల సంక్షేమం కోసం తీసుకున్న గొప్ప నిర్ణయం ఇదని పేర్కొన్నారు. ఈ విషయంలో గత ప్రభుత్వం తన బాధ్యతను గాలికొదిలేసిందని విమర్శించారు. కానీ తమ ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించిందని చెప్పారు. కార్మిక నాయకుడైన వెంకటస్వామి వారసుడిగా మంత్రి వివేక్ మంచి నిర్ణయం తీసుకున్నారని తెలిపారు. అమెరికా ఆలోచనను వీడండి... రాష్ట్రంలోని యువతకు సీఎం ఈ సందర్భంగా ఓ సూచన చేశారు. ఐటీ రంగంలో ఉండాలి, అమెరికా వెళ్లాలనే ఆలోచనలను విరమించుకోవాలని కోరారు. ఉద్యోగాలు రాని, ఉపాధి అవకాశాలు లేని చదువులు వ్యర్థమని వ్యాఖ్యానించారు. సాంకేతిక నైపుణ్యంతో జర్మనీ, జపాన్, సింగపూర్ లాంటి ఇతర దేశాల్లో అనేక అవకాశాలను అందిపుచ్చుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఇందుకోసమే రాష్ట్ర ప్రభుత్వం స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, యువతను ప్రోత్సహిస్తోందని తెలిపారు. (మిగతా 2లో..)

## కేంద్రం నిధుల వరద.. బీజేపీ సంబరాలు

### యూసీఎఫ్ ద్వారా రూ. 840 కోట్లు మంజూరు ప్రధాని మోడీ చిత్రపటానికి పాలాభిషేకం




**కరీంనగర్, వాస్తవ తెలంగాణ** అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద తెలంగాణ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం నిధుల వరద పారించడంతో బీజేపీ శ్రేణులు సంబరాలలో మునిగి తేలారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని 3 ప్రధాన ప్రాజెక్టుల కోసం రూ. 5,681 కోట్లను మంజూరు చేయగా.. ఇందులో కరీంనగర్ నగరాభివృద్ధి కోసం కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సహకారంతో ఏకంగా రూ. 840 కోట్ల భారీ ప్యాకేజీని ఆమోదించడం గమనార్హం. ఈ చారిత్రాత్మక నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ భారీ ఎత్తున సంబరాలు నిర్వహించారు. కరీంనగర్ అభివృద్ధికి ఇంతటి భారీ ప్యాకేజీని మంజూరు చేసినందుకు కృతజ్ఞతగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర విద్యుత్ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి, స్థానిక ఎంపీ బండి సంజయ్ కుమార్ల చిత్రపటానికి ఘనంగా పాలాభిషేకం చేశారు. అనంతరం ఒకరికొకరు మిఠాయిలు తినిపించుకుంటూ సంబరాలు జరుపుకున్నారు.

ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ కొలగాని శ్రీనివాస్, బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ యాదగిరి సునీల్ రావు, బీజేపీ జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి, బీజేపీ కార్పొరేటర్లు, పార్టీ ముఖ్య నాయకులు, పెద్ద సంఖ్యలో బీజేపీ శ్రేణులు, నగర ప్రజలు పాల్గొన్నారు.

## ధాన్యం రవాణా, దిగుమతిలో రైతులు ఆందోళన చెందొద్దు-మార్కెట్ చైర్మన్ విమల వెంకటేశ్వర్లు



**మోత్కూర్, వాస్తవ తెలంగాణ** మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్,సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు తో కలిసి శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మిల్లులలో హమాలీల కొరతతో ధాన్యము కాంటాలు , రవాణా, దిగుమతిలో ఇబ్బందులు పడుతున్నామని రైతులు వారి దృష్టికి తీసుకురాగా,తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య ల సహకరంతో కలెక్టర్, సంబంధిత ఉన్నతాధికారులతో మాట్లాడించి త్వరితగతిన ధాన్యం కొనుగోలు పూర్తి అయ్యేలా అన్ని రకాల ఏర్పాట్లు చేస్తామని రైతులకు వివరించారు.ఈ సందర్భంగా వీరి వెంట సంఘ కార్యదర్శి కే వరలక్ష్మి , రైతులు తదితరులు ఉన్నారు.

## నకిలీ పత్తి విత్తనాల ముఠా బట్టబయలు

### ఇద్దరు నిందితుల అరెస్ట్.. రిమాండ్‌కు తరలింపు



(మిగతా 2లో..)

# కేటగిరీలుగా కార్మికులు అన్ స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్ గా విభజన

**(మొదటిపేజీ తరువాయి)**

**బీజేపీది రాజకీయ కోణం...**

ప్రజా సమస్యలను, దేశాల మధ్య యుద్ధాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం రాజకీయ కోణంలోనే చూస్తోందని సీఎం విమర్శించారు. అంతేతప్ప వాటి పరిష్కారానికి ప్రయత్నించటం లేదని దుయ్యబట్టారు. అందుకే ఎన్నికలు కాగానే పెట్రోల్, డీజిల్ ధరలను రోజుకోసారి పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కానీ తమ ప్రభుత్వం ప్రతీ అంశాన్ని దీర్ఘకాలిక దృష్టితోనే చూస్తోందని చెప్పారు. అందుకే కార్మికుల కనీస వేతనం పెంపు పై నిర్ణయం తీసుకున్నామని వివరించారు. రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియ 80 శాతం పూర్తయ్యిందని చెప్పారు. మిగతా ధాన్యాన్ని కూడా త్వరలోనే కొనుగోలు చేస్తామని హామీనిచ్చారు.

**బీఆర్ఎస్ వి శవరాజకీయాలు**

ధాన్యం కొనుగోళ్ల విషయంలో ప్రధాన ప్రతిపక్షం బీఆర్ఎస్ రాద్ధాంతం చేస్తోందని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఆ పార్టీ నేతలు మానవత్వం మరిచిపోయి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల విషయంలో బీఆర్ఎస్ శవ రాజకీయాలు చేస్తోందని దుయ్యబట్టారు. రాజకీయాల కోసం మరీ ఇంత దిగజారి వ్యవహరిస్తారా? అని ప్రశ్నించారు. రైతులపై ప్రతిపక్షాలకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వానికి సూచనలు, సలహాలు ఇవ్వాలని అన్నారు. పోక్సో కేసులో ఏదో సాధించినట్టు బీఆర్ఎస్ నేతలు శాడిస్టుల్లా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. ఆ కేసులో బండి భగీరథ్ ను పోలీసులే అరెస్టు చేశారని తెలిపారు. బండి సంజయ్ తన కుమారుడిని తానే అప్పగించానని చెబుతున్నారు.. కానీ ఇంట్లోనే ఎందుకు ఆ పని చేయలేదని ప్రశ్నించారు. ఇలాంటి వాస్తవాలను పక్కనబెట్టిన బీఆర్ఎస్ నేతలు అవాకులు చెవాకులు పేలుతున్నారని విమర్శించారు. రాజకీయాలు చేయాలనుకుంటే ఎన్నికల్లో ఓడించాలి తప్ప దిగజారి ప్రవర్తించొద్దని హితవు పలికారు. కేటీఆర్ బావమరిది ఫామ్ హౌస్ లో డ్రగ్స్ దొరికినప్పటికీ నోటీసులు ఇచ్చిన తర్వాతే విచారణ చేపట్టామని తెలిపారు. బండి భగీరథ్ విషయంలోనూ ఇలాగే వ్యవహరించామని చెప్పారు. పోక్సో కేసులో పోలీసులు ప్రొసీజర్ ప్రకారమే వ్యవహరిస్తున్నారని స్పష్టం చేశారు.

**ఇంకా కల్వకుంట్ల రాజ్యాంగంలోనే ఉన్నారా**

మాజీ మంత్రి కేటీఆర్ తాను ఇంకా కల్వకుంట్ల రాజ్యాంగంలోనే ఉన్నట్టు భ్రమ పడుతున్నారని సీఎం ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి కుర్చీ నుంచి కేసీఆర్ దిగిపోయి చాలా రోజులైందని ఎద్దేవా చేశారు. తన పార్టీ మీటింగ్ కోసం జగిత్యాలకు వెళ్లిన కేసీఆర్.. రాష్ట్రంలో ఇంత పెద్ద సంఘటన జరిగితే ఎందుకు బయటకు రాలేదని నిలదీశారు.

**సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం...**

కులగణన విషయంలో సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని సర్వోన్నత న్యాయస్థానం కూడా సమర్థించడం తమకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో జనగణనతోపాటు కులగణనను చేపట్టడమేగాక అన్ని వివరాలను ప్రజల ముందుంచామని వివరించారు. ఈ విషయంలో తెలంగాణ దేశానికే దిక్సూచిగా నిలిచిందన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కూడా తక్షణమే జనగణనలో కులగణన చేర్చటం ద్వారా బలహీన వర్గాలకు అన్ని రంగాల్లో సముచిత స్థానం కల్పించాలని డిమాండ్చే చెశారు.

**ప్రభుత్వం ప్రకటించిన కనీస వేతనాల పెంపుదల ఇలా**

1జోన్ 1 లో అన్ స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనం ప్రస్తుతం రూ.12,750 నుంచి రూ.16 వేలు, సెమీ స్కిల్డ్ రూ.13,152 నుంచి రూ.17 వేలు, స్కిల్డ్ రూ.13,772 నుంచి రూ.18,500, హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచారు.

2 జోన్ 2 లో అన్ స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనం రూ.12,470 నుంచి రూ.15 వేలకు, సెమీ స్కిల్డ్ రూ.13,152 నుంచి రూ.16 వేలకు, స్కిల్డ్ రూ.13,772 నుంచి రూ.17,500, హైలీ స్కిల్డ్ కేటగిరీలో రూ.14,607 నుంచి రూ.19 వేలకు పెంచారు.

3 జోన్ 3 లో అన్ స్కిల్డ్ కేటగిరీలో కనీస వేతనం రూ.14 వేలు, సెమీ స్కిల్డ్ కు రూ.15 వేలు, స్కిల్డ్ కు రూ.16,500, హైలీ స్కిల్డ్ రూ.18 వేలకు పెంచారు.

# నకిలీ పత్తి విత్తనాల ముఠా బట్టబయలు




**జైనూర్, వాస్తవ తెలంగాణ** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో నకిలీ పత్తి విత్తనాల అక్రమ రవాణా, విక్రయాలపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. ఈ నేపథ్యంలో సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ పరిధిలో సాగుతున్న నకిలీ విత్తనాల దందాను పోలీసులు విజయవంతంగా బట్టబయలు చేశారు. నిర్వహించిన ఆకస్మిక తనిఖీల్లో మొత్తం 5.45 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పీ నితికా పంత్ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించారు.

**వాహన తనిఖీల్లో దొరికిన నిందితులు:**

ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. సిర్పూర్ (యు) పోలీస్ స్టేషన్ సమీపంలో ఎస్ఐ విక్రమ్ తన సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనుమానాస్పదంగా సంచరిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించారు. మొదట వారి వద్ద నుంచి 68 కిలోల బరువు గల 152 ప్యాకెట్ల పత్తి విత్తనాలు లభించాయి. ఒక్కో ప్యాకెట్‌లో సుమారు 450 గ్రాముల చొప్పున విత్తనాలు ఉన్నాయి. అయితే, ఆ ప్యాకెట్లపై ప్రభుత్వ ఆమోదిత వివరాలు గానీ, క్యూఆర్ కోడ్ (ఝ= జశీుఎ), హోలోగ్రామ్, లాట్ నెంబర్ వంటి ఎలాంటి గుర్తింపులు లేకపోవడాన్ని పోలీసులు గమనించారు. దీనిపై వెంటనే స్థానిక మున్సిపల్/మండల వ్యవసాయ శాఖ అధికారి ఆనందరావుకు సమాచారం అందించగా, ఆయన క్షేత్రస్థాయికి చేరుకుని ఆ విత్తనాలను పరిశీలించి అవి నకిలీవని నిర్ధారించారు. అనంతరం అధికారులు పంచనామా నిర్వహించి పోలీసులకు రాతపూర్వక ఫిర్యాదు చేశారు.

**ఇళ్లపై దాడులు.. భారీగా నిల్వలు గుర్తింపు:**

ఈ కేసుపై ఆసిఫాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ అశోక్ ఆధ్వర్యంలో విచారణను మరింత వేగవంతం చేశారు. గత రెండు నెలలుగా సిర్పూర్ (యు) మండల పరిధిలో లాభాపేక్షణతో అమాయక రైతులకు ఈ నకిలీ విత్తనాలను సరఫరా చేసేందుకు నిందితులు ప్రణాళికలు వేసినట్లు తేలింది. ఇందులో భాగంగా నిందితుడైన ఏ-2 (నైతం జంగు) ఇంటిపై పోలీసులు దాడి చేయగా, అక్కడ మరో 1,100 ప్యాకెట్ల (4.90 క్వింటాళ్లు) నకిలీ పత్తి విత్తనాలు లభ్యమయ్యాయి. దీంతో పోలీసులు మొత్తం కలిపి 5.45 క్వింటాళ్ల నకిలీ విత్తనాలను స్వాధీనం చేసుకున్నారు.

**నిందితుల వివరాలు:**

ఈ కేసులో ఏ-1 నిందితుడిగా మధ్యప్రదేశ్‌కు చెందిన వ్యాపారి మంగునాథ్ (ప్రస్తుతం ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లిలో వ్యాపారం చేస్తున్నాడు) కాగా, ఏ-2 నిందితుడిగా సిర్పూర్ (యు) మండలానికి చెందిన మేస్త్రి నైతం జంగును పోలీసులు గుర్తించారు. వీరిద్దరినీ అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ తెలిపారు. ఈ నకిలీ విత్తనాల ముఠాను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డీఎస్పీ అశోక్, ఎస్ఐ విక్రమ్, కానిస్టేబుళు నాగేంద్రబాబు, నాగేంద్రలను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించి రివార్డులను ప్రకటించారు.

వానకాలం సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో రైతులు నకిలీ విత్తనాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ నితికా పంత్ సూచించారు. కేవలం ప్రభుత్వ అనుమతి పొందిన అధీకృత విక్రయ కేంద్రాల (లైసెన్స్ షాపుల) నుంచే రశీదులతో సహా విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడైనా నకిలీ విత్తనాల విక్రయాలు లేదా అక్రమ నిల్వల సమాచారం ఉంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా 'డయల్ 100' ద్వారా గానీ సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని ఆమె కోరారు.

# బయోమెట్రిక్ కూ భారీ స్పందన



**వాస్తవ తెలంగాణా డైలీ న్యూస్ కంటోన్మెంట్ /.** ఎండలు ఎక్కువ వలన పెద్ద మనుషులకు ఇబంది అవుతాద్దని.పెద్ద కామేల పాత పెన్షన్ (ఓల్డ్ ఏజ్ మరియు విడో ) దారులకు మనవీ చేయడము ఏమనగా రెపు అనగా ఉదయం పెద్ద కామేలా కమ్యూనిటీ హాల్ (బస్తీ దావక్కన ) వద్ద మండల్ తహసీల్దార్ ఆఫీసియలస్ బయో మాట్రిక్ ముద్రాలను తీసుకోవడానికి వస్తున్నారు పైనా పేరుకొన్న పాత పెన్షన్ దారులు వారి యొక్క ఆధార్ కార్డు తో హాజరు అయి అధిక సంఖ్యలో మహిళలు తమ తమ బయో మాట్రిక్ విన్యిగించుకున్నారు.ఇట్లుఎన్ . విశ్వనాధ్ మరియు బృందం స్థానికులు. భానుచందర్. సీ. సీ.ఏల్.ఏ. ఏమ్. ఆర్.ఓ. డి రఘు. కే. ఆర్. దయానంద్. పుణ్యవతి. అనితదశరథ్ ఎస్ అరుణ్. కుమార్. సీ. కనకరామ్ ఈ కార్యక్రమం లో సుమారు నూట్ట దేబాయ్ రెండు మహిళలు బామెట్రిక్ ను వినియోగించుకున్నారు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా అదనప్పు,ఎస్పీ చైతన్య రెడ్డి మేడం మర్యాదపూర్వకంగా కలిసిన బీసీ ఎస్సీఎస్టీ మైనార్టీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సాయి భాష




**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా నూతన అదనపు ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డి గారిని జిల్లా పోలీస్ కార్యాలయంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఆమెకు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తూ స్వాగతం పలికారు మరి అలాగే విద్యార్థులుఎదుర్కొంటున్న సమస్యల పట్ల పోరాటంలో మీ సహకారం అందించాలని కోరడం జరిగిందిజిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు మేడం ఎల్ సమర్థవంతంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు పాల్గొన్నారుపవన్ నరేష్ చిన్న తదితరులు పాల్గొన్నారు.

# సదాశివపేట పట్టణంలో డిసి ఎమ్మెస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని







**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్** సంగారెడ్డి జిల్లా సదాశివపేట పట్టణంలో బిసి ఎమ్మెస్ ఆధ్వరంలో ఏర్పాటు చేసిన జన్మదిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే ప్రభుత్వ తీరుపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.నిన్ననే జిల్లా కలెక్టర్‌తో సమావేశమై వెంటనే జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని కోరిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. రైతులు పంటను మార్కెట్‌కు తీసుకొచ్చి రోజుల తరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి దారుణమన్నారు. సదాశివపేట పరిధిలో మొత్తం 4 వేల 693 ఎకరాల్లో జొన్న పంట సాగు జరిగిందని తెలిపారు. ఒక ఎకరానికి 30 నుంచి 35 క్వింటాళ్ల వరకు దిగుబడి వస్తోందని, కానీ ప్రభుత్వం మాత్రం పరిమిత క్వింటాళ్లనే కొనుగోలు చేస్తోందని విమర్శించారు. కనీసం ఎకరానికి 20 క్వింటాళ్ల వరకు ఎలాంటి ఆంక్షలు లేకుండా కొనుగోలు చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారని పేర్కొన్నారు. కొండాపూర్ 4 వేల తొమ్మిది వదల 99 ఎకరాలో విస్తీర్ణం లో సాగు చేసినారు ప్రభుత్వం విధించిన పరిమితుల కారణంగా రైతులు బయట మార్కెట్‌లో తక్కువ ధరలకు జొన్నలను అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.ఎల్ పండించేది రైతు లాభపడేది దళారులా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అకాల వర్షాలు పడితే రైతుల ధాన్యం, జొన్నలు తడిసి నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. వెంటనే తార్పాలిన్లు, గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, షెడ్లు వంటి సౌకర్యాలు సరిపడా అందుబాటులో ఉంచాలని అధికారులను డిమాండ్ చేశారు. రైతు చెమట చుక్క వృథా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు వాన వచ్చినప్పుడు గొడుగు పట్టినట్టు ఎన్నికల సమయంలో మాత్రమే రైతు గుర్తొస్తున్నాడు" అంటూ ప్రభుత్వంపై ఎద్దేవా చేశారు. రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే కాంగ్రెస్ పార్టీ రైతుల తరఫున పెద్ద ఎత్తున పోరాటాలు చేపడుతుందని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో టీజీఎల్ సి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి, మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లుకిసాన్ సంగ్ అధ్యక్షులు నరసింహారెడ్డి అంజన్న అక్బర్ హుస్సేన్ చీల మల్లన్న రైతులు నాయకులు కార్యకర్తలు కార్యక్రమం పాల్గొన్నారు.

# ఐరన్ కంపెనీలో ఘోర ప్రమాదం.. కార్మికుడి కాలు కట్

## క్రేన్ బెల్ట్ తెగి శ్రీకాకుళం కార్మికుడికి తీవ్ర గాయాలు
## జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డి నగర్‌లో ఘటన
## ప్రాణాపాయ స్థితిలో ఆసుపత్రిలో చికిత్స


**జీడిమెట్ల, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** పరిశ్రమల్లో భద్రతా ప్రమాణాల నిర్లక్ష్యం మరో కార్మికుడి జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టింది. జీడిమెట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని రాంరెడ్డి నగర్‌లో ఉన్న ఓ ఐరన్ కంపెనీలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. క్రేన్ బెల్ట్ తెగిపడి భారీ ఇనుప లోడ్ కాలిపై పడటంతో అతని ఎడమ కాలు మోకాలి కింది భాగంలో తెగిపోయింది. ప్రస్తుతం బాధితుడు ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నాడు. స్థానికులు, తోటి కార్మికులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకాకుళం జిల్లాకు చెందిన రామకృష్ణ (40) ఉపాధి నిమిత్తం నగరానికి వచ్చి రాంరెడ్డి నగర్‌లోని ఐరన్ కంపెనీలో పనిచేస్తున్నాడు. విధుల్లో భాగంగా శుక్రవారం భారీ ఇనుప పరికరాలను క్రేన్ సహాయంతో అన్‌లోడ్ చేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు నాలుగు మీటర్ల ఎత్తుకు ఎత్తిన ఇనుప లోడ్‌ను మోస్తున్న బెల్ట్ ఒక్కసారిగా తెగిపోయింది. దీంతో భారీ ఇనుప సామాగ్రి నేరుగా రామకృష్ణ కాలిపై పడింది. భారీ బరువు పడటంతో రామకృష్ణ ఎడమ కాలు మోకాలి కింది భాగం వరకు పూర్తిగా తెగిపోయినట్లు సమాచారం. తీవ్ర రక్తస్రావంతో బాధితుడు అక్కడికక్కడే కుప్పకూలగా, తోటి కార్మికులు వెంటనే అత్యవసర సేవలకు సమాచారం అందించారు. ఘటనాస్థలికి చేరుకున్న అత్యవసర సిబ్బంది బాధితుడిని సమీపంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనతో కంపెనీలో భద్రతా ప్రమాణాల అమలుపై కార్మికుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. భారీ యంత్రాలు, ఇనుప సామాగ్రి తరలింపులో ఉపయోగించే క్రేన్లు, బెల్టుల నాణ్యతను యాజమాన్యం పట్టించుకోవడం లేదని కార్మికులు ఆరోపిస్తున్నారు. కనీస భద్రతా పరికరాలు లేకుండానే పనులు చేయిస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. సమాచారం అందుకున్న జీడిమెట్ల పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని



వివరాలు సేకరించారు. ప్రమాదానికి గల కారణాలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. యాజమాన్యం నిర్లక్ష్యంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితుడి కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు.

# జీవ వైవిధ్య పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## అడవుల సంరక్షణతోనే భూమిపై జీవ సమతుల్యత
## అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా లయన్ అన్నెం కోటిరెడ్డి పిలుపు



**కుత్బుల్లాపూర్, వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** భూమిపై ఉన్న సమస్త జీవరాశుల మనుగడకు జీవ వైవిధ్యం ఎంతో కీలకమని పర్యావరణ పరిరక్షణ సమితి ఛైర్మన్ పేర్కొన్నారు. అంతర్జాతీయ జీవ వైవిధ్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడారు. భూమిపై నివసించే మానవులు, జంతువులు, వృక్షాలు, సూక్ష్మజీవుల మధ్య నెలకొనే సహజ సమతుల్యతనే జీవ వైవిధ్యంగా పేర్కొంటారని తెలిపారు. ఈ సమతుల్యత దెబ్బతింటే ప్రకృతి వ్యవస్థలు సంక్షోభంలో పడటమే కాకుండా మానవ మనుగడకూ ముప్పు ఏర్పడుతుందని హెచ్చరించారు. ప్రస్తుతం అడవుల నరికివేత, పెరుగుతున్న కాలుష్యం, అక్రమ వేట, ప్లాస్టిక్ వినియోగం వంటి కారణాలతో అనేక అరుదైన జీవజాతులు అంతరించిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ చెట్లు నాటడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, నీటి వనరులను కాపాడడం, వన్యప్రాణుల సంరక్షణకు సహకరించడం వంటి చర్యలను అలవాటు చేసుకోవాలని సూచించారు. జీవ వైవిధ్య పరిరక్షణ ద్వారా భావితరాలకు స్వచ్ఛమైన పర్యావరణాన్ని అందించవచ్చని తెలిపారు. ప్రకృతిని కాపాడటం అంటే మన భవిష్యత్తును కాపాడటమేనని, జీవ వైవిధ్య సంరక్షణ ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు.

# సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మిస్తున్న అనిత రమేష్..

## భూమి పూజ చేసిన సర్పంచ్ బండ లక్ష్మి నరసింహ..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** శంకర్ పల్లి మండలం పొద్దుటూరు గ్రామం లోని 3వ వార్డులో ఆ వార్డు నెంబర్ నట్టల అనిత రమేష్ తమ సొంత నిధులతో నూతన డ్రైనేజీ నిర్మాణా కార్యక్రమం నిర్వహించగా, గ్రామ సర్పంచ్ బండ లక్ష్మీ నర్సింహా,వార్డు నెంబర్లతో కలిసి భూమి పూజ చేశారు. 3వ వార్డులో ఏ సమస్య ఉన్న తన వంతు సహకారం అందిస్తూ, వార్డు అభివృద్ధికి కృషి చేస్తామని అనిత రమేష్ అన్నారు. వార్డులో మౌలిక వస్తువుల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఇందుకు అందరి సహకారం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కవేలి గోవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఏనుగు నర్సింహా రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు ఏనుగు నరేందర్ రెడ్డి, ఎంకెపల్లి మాధవ్, బేగారి సింహం రాజు,కవేలి తిరుపతి రెడ్డి,కోటే ప్రశాంత్,గ్రామ పెద్దలు పట్నం మోహన్ రెడ్డి, రఘుపతి రెడ్డి, మల్లారెడ్డి,కటికే శ్రీనివాస్, పులకండ్ల గోపాల్ రెడ్డి,కొలను శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# కాప్రా సర్కిల్ డిసి శ్రీహరి అద్వర్యం లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం..

## పాల్గొన్నా శానిటేషన్ సూపర్ వైజర్ సుదర్శన్..






**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం డాక్టర్ ఎస్ రావు నగర్ లక్ష్మీపురం, మరియు అనుపురం కాలనీ ప్రాంతంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి ఆధ్వర్యంలో దోమల నివారణ కార్యక్రమంలో భాగంగా ఎంటమాలజీ సిబ్బంది ఫ్రైడే డ్రైడే అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మన ఇళ్లలో పనికిరాని వస్తువులలో నీరు నిలువ ఉన్నందువల్ల అందులో దోమలు గుడ్లు పెట్టి లార్వాలు ఎంపీలు చెంది దోమల వ్యాప్తికి కారణమవుతాయని కావున ప్రతి శుక్రవారం డ్రైవింగ్ పాటించి నీటిని తొలగించాలని లేనియెడల దోమలు అభివృద్ధి చెంది మలేరియా డెంగ్యూ చికెన్ గున్యా లాంటి ప్రాణాంతకమైన వ్యాధులు వ్యాపిస్తాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి ఏఈ ఎంటమాలజీ రమేష్ మరియు ఎంటమాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# జవహర్ నాగర్ డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం కోసం అఖిలపక్ష సమావేశం లో ఈటెల రాజేందర్...

## -పాల్గొన్నా నాగారం డివిజన్ పలు పార్టీ నాయకులు...



**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ లోని డంపింగ్ యార్డు శాశ్వత పరిష్కారం కోసం అఖిలపక్ష నాయకులు ప్రభుత్వ రాంకి అధికారులతో కలిసి జవహర్ నగర్ డంపు యాడ్ లో క్షేత్ర స్థాయిలో పరిశీలన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ఈటెల ఎంపీ రాజేందర్ మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మరియు కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి డిసిసి అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, నాగారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి మాజీ వైస్ చైర్మన్ మల్లేష్ యాదవ్ మాజీ కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్ పంగ హరిబాబు, అన్నం రాజు సురేష్, మాజీ వార్డ్ నెంబర్ సాయినాథ్ గౌడ్, నక్క కిషోర్ గౌడ్, రామక్కపేట రవీందర్ రెడ్డి, రాజు గౌడ్, రాజశేఖర్ తదితరులు నాయకులు పాల్గొన్నారు.




# జవహర్ నాగర్ డంపింగ్ యార్డు యాజమాన్యం తో సమీక్షా... ఎమ్మెల్యే మల్లారెడ్డి,మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/**మేడ్చల్ జిల్లా కాప్ర మండలం మేడ్చల్ మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని జవహర్ నగర్ డంపింగ్ యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం డప్పింగ్ యార్డ్ ను సందర్శించి ,డప్పింగ్ యార్డ్ ను నిర్వహిస్తున్న రాంకీ సంస్థ ప్రతినిదులతో చర్చలు జరిపడం జరిగింది.రోజు వారిగా వచ్చే చెత్త ఎంత శుద్దీకరణ కోసం ఏలాంటి



పద్ధతులు అవలంబిస్తున్నారు... ప్రజలకు నష్టం జరగకుండా ఉండాలంటే ఏం చేయాలనేదాని మీద అద్యయనం చేయాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్, మల్కాజ్గిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి డీసీసీ అధ్యక్షుడు తోటకూర వజ్రెష్ యాదవ్,మాజీ మేయర్ కావ్య, మాజీ ప్రజాప్రతినిధులు,జేఏసీ సభ్యులు,అధికారులు పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక సమావేశంలో

# కలెక్టర్ మను చౌదరి,డిసిసి వజ్రేష్ యాదవ్








**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక జిల్లా స్థాయి కార్యక్రమం శుక్రవారం అంతాయిపల్లి లోని యస్ యన్ ఆర్ వేద కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించబడింది. జిల్లా కలెక్టర్ మను చౌదరి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి,ఫైజాన్ అహ్మద్,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బోంగునూరి శ్రీనివాస్ రెడ్డి,మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ బొమ్మలపల్లి నర్సింహులు యాదవ్,జిల్లా ఆర్టిఏ మెంబర్ భీమిడి జైపాల్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్లు శిరీష్,శ్రీదేవీ,రవి,వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు,పలువురు ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పార్టీ నాయకులు,తదితరులు,మహిళ సోదరీమణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా డిసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ రెండు కళ్ళుగా ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు.ప్రజా సమస్యలే పరిష్కారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని అన్నారు.99 రోజులపాటు పది అంశాలపై ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు గ్రామ,మండల, నియోజకవర్గ మరియు జిల్లా స్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించినట్లు తెలిపారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలు నివేదికలను తయారుచేసి దశలవారీగా ప్రజల సమస్యలు పరిష్కరిస్తామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఎస్సీ,బీసీ,మైనార్టీ వర్గాల విద్యకు ప్రాధాన్యమిస్తుందని ఇందులో భాగంగా ప్రతి నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేయాలని ప్రజా ప్రభుత్వం నిర్ణయించి మన నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేశారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం,సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేస్తోందని తెలిపారు.జిల్లాలో అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు చేరవేస్తున్న తీరు అభినందనీయమన్నారు.రైతులు,మహిళలు, వృద్ధులు,విద్యార్థులు,నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు.ప్రజలకు పారదర్శకంగా,వేగవంతంగా సేవలు అందించేందుకు అన్ని శాఖలు కృషి చేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారం,పెండింగ్ దరఖాస్తుల క్లియరెన్స్,వార్డు స్థాయి అభివృద్ధి కార్యక్రమాల అమలుపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను కోరారు.భవిష్యత్తులో కూడా ఇదే సమన్వయంతో పనిచేసి జిల్లాను అభివృద్ధిలో ముందంజలో నిలపాలని కోరారు.తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలు ప్రజాపాలన ప్రణాళిక ప్రజలకు చేరువవుతున్నాయని తెలిపారు.జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ప్రజాపాలన కార్యక్రమాన్ని విజయవంతం చేశాయని అభినందించారు.జిల్లాలో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ అభివృద్ధి కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు.రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,గృహజ్యోతి,చేయూత పెన్షన్లు వంటి పథకాల ద్వారా ప్రజలకు నేరుగా లబ్ధి చేకూరుతోందన్నారు.ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు.గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి,ఉపాధి అవకాశాల కల్పన,విద్యా మరియు వైద్య రంగాల బలోపేతానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు.ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు అందరూ కలిసి పనిచేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక పథకాలైన రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 సబ్సిడీ గ్యాస్ సిలిండర్,గృహజ్యోతి,సన్న రకం వరికి బోనస్,చేయూత పెన్షన్లు,కళ్యాణలక్ష్మి,షాదీ ముబారక్,ఇందిరా మహిళా శక్తి బ్యాంక్ లింకేజీ,వడ్డీ లేని రుణాలు, ఇందిరమ్మ చీరలు,కొత్త రేషన్ కార్డులు,సన్న బియ్యం పంపిణీ వంటి కార్యక్రమాలపై కూడా శాఖల అధికారులు ప్రజలకు వివరించారు.

# ప్రకృతిపై అపార మైన ప్రేమ, గ్రామీణ సంస్కృతిపై ఉన్న గౌరవం

## -వ్యాపార కోణం లేదు.. వివాదాలకు తావు లేదు -ఎక్స్ పీరియం ఎకో పార్కు ఫౌండర్ రాందేవ్ రావు

**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** ప్రకృతిపై అపార మైన ప్రేమ, గ్రామీణ సంస్కృతిపై ఉన్న గౌరవంతోనే 'టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ఎక్స్ పీరియం-2026ను నిర్వహించాలనే ఆలోచన చేశాం తప్ప, ఇందులో ఎలాంటి వ్యాపార కోణం కానీ, స్వలాభం కానీ లేదని ఎక్స్పిరియం ఎకో పార్కు ఫౌండర్ రాందేవ్ రావు స్పష్టం చేశారు. సమాజంలో కొందరు వ్యక్తులు ఈ ఫెస్టివల్ పై భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేసిన నేపథ్యంలో... ఎవ దీని వ్యక్తిగతంగా విమర్శించకుండా, ఎవరి మనోభావాలను గాయపరచకుండా, తన ఆలోచనల వెనుక ఉన్న నిష్కల్మషమైన ఆశయాన్ని ఆయన వివరించారు. సమాజంలో అనవసర వివా దాలకు తావు ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే ఈ 'టాడి ఫెస్టివల్'ను రద్దు చేసుకుంటున్నట్లు శుక్రవారం మీడియా సమావేశంలో రాందేవ్ రావు ప్రకటించారు. ఈ రద్దు నిర్ణయం వల్ల తమకు ఎలాంటి నష్టం లేదని, ప్రకృతిపై తమకున్న ప్రేమ ఎప్పటికీ తగ్గ దన్నారు. భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణ కోసం, ప్రకృతి వనాల అభివృద్ధి కోసం తమ వంతు కృషిని నిరంతరం కొనసాగిస్తూనే ఉంటామని స్పష్టం చేశారు.

**కల్లుకు ప్రాచుర్యం కల్పించాలన్నదే ఉద్దేశం..**

టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ఎవరికీ వ్యతిరేకం కాదు. ఎవరి బిజినెస్ ని లాక్కోవడానికి కాదు. నేను నా ఇతర వ్యాపారాలను వదిలి గీత కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా ఈ టాడి మ్యూజికల్ ఫెస్టి వల్ నిర్వహించాలనుకున్నానని రాందేవ్ రావు వివరించారు. నేను ఒక గ్రీన్ లవర్ని.... కల్లు మీద ఉన్న అభిమానంతో తాటి చెట్లను కూడా కలెక్ట్ చేయడం జరిగిందని, దాదాపు 270 వెరైటీల తాటి చెట్లను ప్రపంచంలోని వివిధ దేశాల నుంచి తెచ్చి, దాదాపు 10 కోట్లు వెచ్చించి, ఇండియాలో ఎవరి దగ్గర లేనన్ని చెట్లను తను సేకరించినట్లు గుర్తు చేశారు. కల్లు మీద ఉన్న ప్రేమతో వివిధ దేశాల్లో





స్టడీ చేశానని, తాటి సంబంధిత ప్రొడక్ట్స్ మార్కెట్ సిచు యేషన్ ఏంటి అని తెలుసుకుని ఇక్కడ కల్లుకు ప్రాచుర్యం కల్పిం చాలన్న ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టాలనుకున్నానని తెలిపారు. ఇంత అభిమానం ఉన్న తనను కొందరు ఎందుకు నెగిటివ్ గా తీసుకున్నారో అర్థం కావడం లేదన్నారు. తాను గవర్నమెంట్ తో కుమ్మక్కయ్యానని కొత్త ట్విస్ట్ తెరపైకి తీసుకువచ్చారని, కల్లును ఇష్టపడే వ్యక్తిగా, కల్లుకు ప్రాచుర్యం కల్పించాలన్నదే నా ఉద్దేశమని, మరీ ముఖ్యంగా కల్లును ఒక స్టేటస్ సింబల్లా చేయాలని అనుకుంటున్నానని వివరించారు. టాడి మ్యూజికల్ ఫెస్టివల్ ప్రకటన సందర్భంలో నేను కల్లు బిజినెస్ చేస్తానని ఎక్కడా అనలేదని స్పష్టం చేశారు.. ఇది రాష్ట్ర డ్రింక్ గా డిక్లేర్ చేయమని కూడా నేను అన్నానని. ఇందులో తప్పేముందన్నారు. ఒక ఎకరంలో ఈత చెట్లు, తాటి చెట్లు, జీళ్లు చెట్లు పెడితే గీత కార్మికులు ఫార్మింగ్ చేసుకోవచ్చని.. ప్రతి ఒక్కరూ చేస్తే వారి లైవ్లీహుడ్ బాగుంటుందన్నారు. కేవలం అభిమానంతో, గవర్న మెంట్ కు ఒక కనువిప్పు రావాలనే ఉద్దేశంతోనే తప్ప.. ఇందులో కొందరు ఈ కార్యక్రమాన్ని నెగిటివ్ చూడడాన్ని తీవ్రంగా రాందేవ్ రావు ఆవేదన వ్యక్తం చేశారు. టాడి ఫెస్టివల్ ఎవరికీ వ్యతిరేకం కాదు. మారుతున్న కాలంతో పాటు గీత వృత్తిని, కల్లు అనుబంధ ఉత్ప త్తులను ఆధునీకరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాందేవ్ రావు చెప్పారు. తనపై నెగిటివ్ ప్రచారాలు చేసే వారు వాస్తవాలను గ్రహించుకోవాలని, తనపై ఉన్న అపోహలను, ప్రతికూల భావాలను తొలగించుకోవాలని, గీత కార్మికుల సంక్షేమానికి తన వంతు బాధ్యత పోషిస్తానని రాందేవ్రావు తెలిపారు. ఈ సంద ర్భంగా గ్రామీణ జీవన విధానంలో భాగమైన తాటి చెట్టు విశిష్ట తను నేటి తరానికి పరిచయం చేయాలనే సదుద్దేశంతోనే ఈ కార్యక్రమానికి చేపట్టాలనుకున్నానని రాందేవ్రావు చెప్పారు. మానవ జీవన ప్రయాణంలో తాటి చెట్టు పాత్ర అనన్యసాన్యం. తాటి ఆకులతో ఇళ్లకు కప్పులు వేసుకోవడం, తాటి చాపలు, తాటి విసన కర్రలు, తాటి బుట్టలు చేయడం, తాటి ముంజలు వేస విలో ఇచ్చే చలువ, ఆరోగ్యం అమూల్యం తదితర అంశాలు మన సంస్కృతిలో భాగమని వివరించారు. తాటి చెట్టు వేరు నుంచి చివరి ఆకు వరకు ప్రతిదీ మానవాళికి ఉపయోగపడేదేనని, అలాంటి వృక్షసంపదను, గ్రామీణ కళలను గౌరవించాలనేదే ఆశ యంతో టాడి ఫెస్టివల్ చేపట్టి.. తద్వారా గీత కార్మికులకు అండగా తన వంతు బాధ్యతగా నిలవాలనుకున్నానని వివరించారు.

**కల్లు వ్యాపారంతో సంపాదిస్తున్నానని నిరూపిస్తే రూ.కోటి ఇస్తా..**

తాను కల్లు వ్యాపారం ద్వారా సొమ్ము సంపాదిస్తున్నానని లేదా ఆ వ్యాపారంలో భాగస్వామిగా ఉన్నానని ఎవరైనా నిరూపిస్తే, వారికి రూ. కోటి బహుమతిగా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నానని రాందేవ్ రావు సవాల్ విసిరారు. పనిగట్టుకుని తనను టార్గెట్ చేస్తూ పాయింట్ అవుట్ చేస్తున్న వారు ఈ సవాల్ను స్వీకరించా లని, ఆధారాలు ఉంటే తన ముందుకు రావాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో జరిగిన ఒక అధికారిక సమావేశంలో తాను కేవలం సంప్రదాయ వృత్తుల ప్రోత్సాహం, మార్కెటింగ్ కోణంలోనే కొన్ని సూచనలు చేశానని స్పష్టం చేశారు. ఐదు నక్షత్రాల (ఫైవ్ స్టార్) హోటళ్లతో పాటు అన్ని బార్లలో బీరుతో పాటు కల్లును కూడా అందుబాటులో ఉంచి విక్రయించేలా చర్యలు తీసుకోవాలని, దీనివల్ల స్థానిక గీత కార్మికులకు మేలు జరుగు తుందనే ఉద్దేశంతోనే ఆ ప్రతిపాదన చేశానని వివరించారు. ఈ భావనను తప్పుగా చిత్రీకరిస్తూ కొందరు రాజకీయ లబ్ధి కోసం దుష్ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. 'నాకు సొంతంగా ఎలాంటి కల్లు వ్యాపారం లేదని, అందులో పెట్టుబ డులు కూడా లేవని స్పష్టం చేశారు. కేవలం గీత కార్మికుల సంక్షేమం కోసమే మాట్లాడాను తప్ప, నా వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదన్నారు..

# కాసులు” చెల్లిస్తే మౌనం.. తమ దారికి రాకపోతే కూల్చివేతలు

**★అక్రమ వసూళ్లలో ఎవరి వాటా ఎంత ?.....**
**★గండిమైసమ్మ తాజ హోటల్ సమీపంలో సీజ్ అయిన అక్రమ వాణిజ్య సముదాయం పూర్తి**
**★బహదూర్‌పల్లిలో కూల్చి వేసిన చోటే భారీ రేకుల షెడ్డు నిర్మాణం పూర్తి**
**★మరి వీటిపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు?**







**దుండిగల్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల కూల్చివేతల వ్యవహారం తీవ్ర వివాదాస్పదమవుతోంది. నిబంధనలను తుంగలో తొక్కి యథేచ్ఛగా సాగుతున్న భారీ భవనాలు, వాణిజ్య సముదాయాలపై కన్నెత్తి చూడని టౌన్ ప్లానింగ్ అధికారులు.. కేవలం కొందరిపైనే కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. “కాసులు” చెల్లిస్తే మౌనం.. తమ దారికి రాకపోతే కూల్చివేతలు అన్నట్లుగా అధికారుల తీరు మారిందన్న విమర్శలు స్థానికంగా జోరుగా వినిపిస్తున్నాయి. పాక్షిక కూల్చివేతలతో రికార్డుల కోసం హడావుడి చేస్తున్న అధికారులు, ఆ తర్వాత అదే భవనాలు పూర్తి స్థాయిలో నిర్మితమై ప్రారంభోత్సవాలకు సిద్ధమవుతున్నా చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది.

**నామమాత్రపు చర్యలు..**

దుండిగల్ సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాల నియంత్రణ పేరుతో టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం కూల్చివేతలు నిర్వహించారు. దొమ్మర పోచంపల్లి గ్రామంలోని సర్వే నెం.168లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మిస్తున్న మూడు భవనాలను, గాగిలాపూర్ గ్రామంలో రహదారిని ఆక్రమించి నిర్మించిన కాంపౌండ్ వాల్‌ను అసిస్టెంట్ సిటీ ప్లానర్ శ్రీనివాస్ ఆధ్వర్యంలోని బృందం కూల్చివేసింది. అయితే, ఈ హడావుడి చర్యలన్నీ కేవలం ఉన్నతాధికారుల కళ్లుగప్పేందుకేనని, ఎంపిక చేసిన కొన్ని నిర్మాణాలపై దాడులు చేసి, అసలు అక్రమార్కులను తప్పించే వ్యూహం ఇందులో దాగి ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**పాక్షిక కూల్చివేతలు.. ఎవరికోసమో..?**

అధికారుల “పాక్షిక” కూల్చివేతల నాటకానికి స్థానికంగా ఉన్న కొన్ని భవనాలే సజీవ సాక్ష్యాలు. గండి మైసమ్మ తాజా హోటల్ పక్కన జీ+2 అనుమతులు తీసుకొని, నిబంధనలకు విరుద్ధంగా అదనపు అంతస్తులతో నిర్మించిన ఓ భవనంపై గతంలో ఫిబ్రవరి నెలలో అధికారులు సీజ్ చేసి, పాక్షికంగా కూల్చివేశారు. కానీ, ఆ తర్వాత టౌన్ ప్లానింగ్ అధికారులకు సదరు అక్రమ భవన నిర్మాణదారుడికి మధ్య ఏమి ఒప్పందం జరిగిందో ఏమో కానీ ఇప్పుడు ఆ నిర్మాణం పూర్తిస్థాయిలో ముస్తాబై, వాణిజ్య కార్యకలాపాలకు సిద్ధమైంది. అదేవిధంగా, బహదూర్‌పల్లిలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో సుమారు 1500 గజాల్లో నిర్మించిన భారీ షెడ్డు విషయంలోనూ గతంలో అధికారులు కంటితుడుపు చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఆ నిర్మాణం సైతం పూర్తి దశకు చేరుకున్నా అధికారులు మౌన ముద్ర దాల్చడం గమనార్హం.

**‘ఉన్నోడికి ఒక న్యాయం లేనోడికి ఒక న్యాయం..**

సామాన్యులు చిన్న ఇల్లు కట్టుకుంటే వాలిపోయే అధికారులు.. పెద్ద తలకాయల అక్రమ కట్టడాల విషయంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. గండి మైసమ్మ నుంచి గాగిలాపూర్ వెళ్లే ప్రధాన రహదారిపై ఎలాంటి అనుమతులు లేకుండా ఒక భారీ షెడ్డు నిర్మాణం యథేచ్ఛగా కొనసాగుతున్నా అధికారులు కన్నెత్తి చూడటం లేదు. కేవలం తమ మాట వినని వారిపై, లేదా స్థానిక రాజకీయ నాయకులు కక్ష సాధింపులో భాగంగా సూచించిన భవనాలపైనే అధికారులు కూల్చివేతల అస్త్రం ప్రయోగిస్తున్నారనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. టౌన్ ప్లానింగ్ శాఖ అవలంబిస్తున్న ఈ ద్వంద్వ వైఖరిపై ప్రజల నుంచి తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఒకరికి నోటీసులు ఇచ్చి పనులు ఆపించడం.. మరొకరికి మౌనంగా అనుమతులు ఇచ్చి పనులు కానిచ్చేయడం వెనుక భారీగా అవినీతి చోటుచేసుకున్నట్లు స్పష్టమవుతోంది. “అక్రమ నిర్మాణాలన్నింటిపైనా పారదర్శకంగా ఒకే విధమైన చర్యలు ఎందుకు తీసుకోరు?'' అని స్థానికులు సూటిగా ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రభుత్వం స్పందించి దుండిగల్ టౌన్ ప్లానింగ్ విభాగంలో జరుగుతున్న ఈ ‘కూల్చివేతల రాజకీయం’పై సమగ్ర విచారణ జరపాలి. పక్షపాతంగా వ్యవహరిస్తున్న అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటేే తప్ప ఈ అక్రమాలకు అడ్డుకట్ట పడదని ప్రజలు ముక్తకంఠంతో డిమాండ్ చేస్తున్నారు.

**సీజ్ తొలగించి నిర్మాణం పూర్తి...**

అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించమంటూ హడావిడి చేసిన పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గండి మైసమ్మ నర్సాపూర్ ప్రధాన రహదారిపై ఇంటి నిర్మాణానికి అనుమతులు పొంది నిబంధనలకు వ్యతిరేకంగా సెల్లార్తో పాటు కూడిన జీ+5 కమర్షియల్ నిర్మాణం చేపట్టారు. ఈ నిర్మాణానికి అధికారులు జనవరి 8న సీజ్ చేశారు. సీజ్ ని తొలగించిన నిర్మాణదారుడుపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాల్సిన అధికారులు నిర్మాణం పూర్తవుతున్న అదేదో తమ పని కాదన్నట్టు వ్యవహరించడం చర్చనీయాంశంగా మారింది. సీజ్ నోటీసుల పేరుతో పట్టణ ప్రణాళిక విభాగ అధికారులు నిర్మాణదారుల వద్ద పెద్ద ఎత్తున దండుకొని అక్రమ నిర్మాణానికి సహకరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. ఏది ఏమైనాప్పటికీ దుండిగల్ పట్టణ ప్రణాళిక విభాగంలో ఆయన ఆడిందే ఆట పాడిందే పాటగా కొనసాగుతుంది. వీరిపై ఉన్నత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని స్థానిక ప్రజలు ఆశిస్తున్నారు.

## ప్రకృతి ప్రేమికుడు ఎక్స్పీరియ అధినేత రాందేవ్ రావు..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్:** రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండలంలోని పొద్దుటూరు గ్రామ పరిధిలో గల ఎక్స్పీరియమ్ ఎకో పార్కు లో ప్రకృతి ప్రేమికుడు ఎక్స్పీరియ అధినేత రాందేవ్ రావు శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... ఎక్స్పీరియమ్ ఎకో పార్క్ గురించి చెప్పాలంటే 85 దేశాలకు పైగా 150 ఎకరాలను 25 వేల రకాల చెట్లను నాటామని ఈ సందర్భంగా తెలియజేస్తూ... తాటి చెట్టు అంటే కళ్ళు గీయడానికే పరిమితం కాదు. అది కనక వర్షం కురిపించే కల్ప వృక్షమని అన్నారు. చిన్నప్పటినుండి కళ్ళు మీద అభిమానం చాలా పెంచుకున్నానని తాటి కల్లును,నీరా,బెల్లం, తేనె, చాక్లెట్లు గా ప్రాసెస్ చేసే యూనిట్లు పెట్టాలని అన్నారు.

## ఆశ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగ మనొత్సవము శ్రీమాత్మా బసవేశ్వర జయ తోత్సవం



**సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూన్** సంగారెడ్డి జిల్లా సదాశివపేటఆశ్రీ ఆది జగద్గురు పంచాచార్య యుగమనోత్సవము, శ్రీ మహాత్మ బసవేశ్వర జయంత హైదరాబాద్ లో నిర్వహించబడు స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన ప్రజా ప్రతినిధులకు సన్మాన కార్యక్రమమునకు పాల్గొనడానికి విచ్చేసిన శ్రీశైల జగద్గురు శ్రీ శ్రీశ్రీ 1008 డాక్టర్ చెన్న సిద్ధి రామ పండితారాధ్య శివాచార్య మహా స్వాములు కు స్వాగతం పలికిన సంగారెడ్డి జిల్లాలోని వీరశైవ లింగాయత్ కార్యనిర్వాక అధ్యక్షులు అన్మిశెట్టి జయప్రకాష్, తెలంగాణ రాష్ట్ర వీరశైవ లింగాయత్ యువజన నాయకుడు గంధం శ్రవణ్ కుమార్ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## బి కే ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేసిన

### స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు...** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 296వ డివిజన్ దుండిగల్‌కు చెందిన కే. అశోక్ ప్రమాదంలో రెండు కాళ్లు కోల్పోయి వైద్య చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న స్టేట్ ప్రోటోకాల్ అండ్ కోఆర్డినేషన్ వైస్ చైర్మన్ బొంగునూరి కిషోర్ రెడ్డి బి కే ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆయనకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా కిషోర్ రెడ్డి మాట్లాడుతూ, బి కె ఆర్ ఫౌండేషన్ ద్వారా ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం మాత్రమే కాకుండా, ఆపదలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తామని తెలిపారు. ప్రజలకు మరియు పార్టీ కార్యకర్తలకు తమ ఫౌండేషన్ ద్వారా భరోసా కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కావలి గణేష్, దొంతి మహేష్, కృష్ణ యాదవ్ మరియు బి కే ఆర్ ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు

## ఆడప బాబ్జి -- వెంకటరమణ దంపతుల 35వ పెళ్లిరోజు సందర్భంగా అన్నదానం



**కుత్బుల్లాపూర్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి దుర్గారావు..** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని సూరారం ప్రాంతానికి చెందిన ఎర్కళ్ రాజు ఆధ్వర్యంలో ఆడప బాబ్జి -- ఆడప వెంకటరమణ దంపతుల 35వ వివాహ వార్షికోత్సవ వేడుకలను సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించారు.సూరారం ఎర్కళ్ రాజు తన పుట్టినరోజు కూడా ఇదే రోజున రావడంతో, ఈ ప్రత్యేక సందర్భాన్ని పురస్కరించుకొని దంపతులు “ఫీడింగ్ స్మైల్స్ ఫౌండేషన్”లో అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అవసరమైన వారికి భోజనాలు పంపిణీ చేసి తమ సేవా మనోభావాన్ని చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, స్నేహితులు, స్థానికులు పాల్గొని దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. సమాజ సేవకు ప్రాధాన్యత ఇస్తూ ప్రతి ప్రత్యేక రోజును సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# గ్రామ అభివృద్ధి ధ్యేయం-బీరంగూడ గ్రామ అధ్యక్షులు అడెల్లి రవీందర్



**అమీన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** బీరంగూడ సమగ్ర అభివృద్ధి కీ అధికారులపై ఒత్తిడి తెచ్చి అభివృద్ధి ని సాధించాలని బీరంగూడ గ్రామ అధ్యక్షులు అడెల్లి రవీందర్ పేర్కొన్నారు శుక్రవారం బీరంగూడ గ్రామ అధ్యక్షులు అడెల్లి రవీందర్ అధ్యక్షతన కమిటీ సభ్యుల సమావేశం జరిగింది. ఇట్టి సమావేశంలో గ్రామ అభివృద్ధి విషయాలు ghmc అధికారాలతో ఫోన్ లో మాట్లాడి అభివృద్ధి కార్యక్రమం గురించి అధికారులను పనులు వేగవంతం చేయాలనీ కోరడమైనది. శుంబుణికుంట చెరువు అభివృద్ధి స్మశాన వాటిక అభివృద్ధి గురించి అధికారులను ఫోన్ లో సంప్రదించడం జరిగింది. మరియు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం పై దేవాలయం పవిత్రత దెబ్బతీసే విదంగా మహాశివారాత్రి వంటి దైవ కార్యక్రమం సమయంలో భక్తులకు ఇలాంటి ఇబ్బంది లేకుండా ఎటువంటి నిర్మాణాలు దేవాలయం చుట్టూ పక్కల జరుగకుండా అధికారులకు ప్రజా ప్రతినిధులను కలవాలని నిర్ణయం చేయడం జరిగింది. ఇట్టి సమావేశం లో ఉపాధక్షులు పిర్జపతి సత్యనారాయణ నక్కల కిష్టయ్య ప్రధాన కార్యదర్శి చిన్న వీరేశం కోశాధికారి బంటుశివ కార్యదర్శి దండు జ్ఞానేశ్వర్ కార్యవర్గ సభ్యులు బంటు ప్రవీణ్ కుహది ప్రభాకర్ ఎడ్ల అశోక్ మొదలగు వారు పాల్గొన్నారు

# పలు సమస్యలపై డిప్యూటీ కమిషనర్‌కు వినతి పత్రం అందజేసిన ఈర్ల రాజు ముదిరాజ్



**అమీన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** బీరంగూడ డివిజన్ పరిధిలో నెలకొన్న పలు ప్రజా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ బీరంగూడ డివిజన్ అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ శుక్రవారం డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా డివిజన్‌లోని రోడ్లు, డ్రైనేజీ, వీధి దీపాలు, పారిశుద్ధ్య సమస్యలు, అక్రమ నిర్మాణాలు, తాగునీటి ఇబ్బందులు తదితర అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్ సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి త్వరితగతిన పరిష్కార చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ఉపాధ్యక్షులు రాజేందర్ గౌడ్, మండల్ కన్వీనర్ రాకేష్ గుప్తా, పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసి చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి



**రాయికోడ్ వాస్తవ తెలంగాణ న్యూస్** జొన్నల కొనుగోలు ప్రతి క్యింటాలుకు =o. 3699/- ప్రతి ఎకరానికి 10-క్యింటాలు మాత్రమే కొనుగోలు చేస్తారు.రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహ ఆదేశానుసారం సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండలం లోని మార్కెట్ యార్డు లో మరియు సింగీతం నల్లబల్లి సొసైటీ లో జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్ యం. సుధాకర్ రెడ్డి, గ్రంథాలయం చైర్మన్ అంజయ్యలి ఇందుకు ప్రభుత్వం మద్దతు ధర 3699/-ప్రజలు దళారులని నమ్మి తక్కువ ధరకు విక్రాంచకుండ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం లో విక్రహించి రైతులు లాభం చెకురలాని కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి విచ్చేసిన చైర్మన్ సుధాకర్ రెడ్డి అన్నారు, ఇందులో పాల్గొన్న వైస్ చైర్మన్ వినయ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఆలయ చైర్మన్ సతీష్ కుల్కర్ని, మాజీగ్రాుజ మల్లికార్జున్ పటేల్, మాజీ వీుా బస్వరాజ్ పటేల్, సర్పంచులు గురుదాస్, బస్వరాజ్, మాజీ సర్పంచ్ కేదారనాథ్, మండల అధ్యక్షులు బాలాజీ నర్సింలు, మాజీ గ్రాుజూ చైర్మన్లు నజీర్ అహ్మద్, నాగశెట్టి, వ్యవసాయ అధికారి సారిక, మండలం లోని సెక్రటరీ విజయ్, మహబూబ్, నాయకులు రఫీక్, బాలయ్య, స్వామిదాస్ మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్నాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధి పరుగులు



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** ఇస్నాపూర్ మున్సిపాలిటీ ప్రజలు ఎంతో నమ్మకంతో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టారని.. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ప్రతి కాలనీలో అభివృద్ధిని పరుగులు పెట్టిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం, ఇస్నాపూర్, చిట్కుల్ వార్డులలో అంతర్గత మురుగునీటి కాలువలు, సిసి రోడ్ల నిర్మాణ పనులకు పాలకవర్గం సభ్యులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని ప్రతి వార్డు శరవేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పారిశ్రామికవాడగా ఉండడంతో పెద్ద ఎత్తున ప్రజలు ఉపాధి పొందుతూ ఇక్కడే స్థిర నివాసం



ఏర్పరచుకుంటున్నారని పేర్కొన్నారు.. ఇందుకు అనుగుణంగా ప్రతి కాలనీలో మౌలిక వసతుల కల్పనకు ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. ప్రభుత్వ సహకారం.. పరిశ్రమల సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సుమలత, మాజీ ఎంపీపీ శ్రీశైలం యాదవ్, సీనియర్ నాయకులు, కౌన్సిలర్ పాండు, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఆయా వార్డుల కౌన్సిలర్లు మమత, వెంకటేష్, ఆంజనేయులు, రాహుల్ రెడ్డి, ఈశ్వరమ్మ, కిషోర్ రెడ్డి, మంజుల, సంధ్య నవీన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, లత, అరుణ్, రాజు, కో ఆప్షన్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి, నిజాముద్దీన్ బాబా, సోనియా రాజు, ఆసియా బేగం, తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమం -- అభివృద్ధి -- మహిళా సాధికారికతకు ప్రభుత్వం-మంత్రి దామోదర రాజనర్సింహ










**సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్** కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పిందంటే చేసి చూపిస్తుంది-టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి.సంక్షేమం, అభివృద్ధి, మహిళా సాధికారికత, సామాజిక భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం బలమైన బాసటగా నిలుస్తోందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు.జిల్లాలో 99 రోజుల ప్రజా పాలన - - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా కంది సమీపంలోని ఎల్.ఎన్. కన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం నిర్వహించిన జిల్లా స్థాయి కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం దూరదృష్టితో నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అండగా నిలవడం ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. కుటుంబ సంక్షేమానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్య సేవలు అవసరమని, ప్రతి ఒక్కరు ఆత్మగౌరవంతో జీవించేలా నైపుణ్య ఆధారిత విద్యను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో గత ఏడాది వెయ్యి ప్రీ-ప్రైమరీ పాఠశాలలు ఏర్పాటు చేయగా, అందులో జిల్లాలోనే సుమారు 130 పాఠశాలలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఇంటర్మీడియట్ వరకు విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్నామని, ప్రతి నియోజకవర్గంలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటు లక్ష్యంగా ఒక్కోటి రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలను నిర్మిస్తున్నామని వివరించారు.మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వయం సమృద్ధిగా జీవించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని మంత్రి అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో స్వయం సహాయక సంఘాలకు బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని తెలిపారు. ఇందిర శక్తి మహిళా క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, నైపుణ్య శిక్షణ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.ఆరోగ్య రంగంలో ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచడంతో పాటు 163 కొత్త చికిత్సలను చేర్చినట్లు మంత్రి తెలిపారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు 90 శాతం వైద్య సేవలు జిల్లాలోనే అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతి 35 కిలోమీటర్లకు ట్రామా కేర్ సెంటర్, ప్రతి 25 కిలోమీటర్లకు డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో 9 వేల నర్సింగ్ పోస్టులు భర్తీ చేయడంతో పాటు 16 నర్సింగ్ కాలేజీలు ఏర్పాటు చేశామని, మొత్తం 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసినట్లు చెప్పారు. సిబ్బంది, మందుల కొరతపై ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సనత్‌నగర్‌లో వెయ్యి పడకల టిమ్స్ ఆసుపత్రిని జూన్ నెలలో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు.టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం రెండున్నర సంవత్సరాల్లో అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఆరు గ్యారంటీలను ప్రజలకు సమర్థవంతంగా అందిస్తోందన్నారు. చెప్పింది చేసి చూపించే ప్రభుత్వంగా ముందుకు సాగుతోందని తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లా యంత్రాంగం అన్ని శాఖల సమన్వయంతో పారదర్శక పాలన అందించే దిశగా కృషి చేస్తోందన్నారు. జిల్లాను రాష్ట్రంలో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కులాంతర వివాహం చేసుకున్న జంటలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. మహిళా సంఘాలకు బ్యాంక్ లింకేజీ చెక్కులను మంత్రి, టి.జి.ఐ.ఐ.సి చైర్‌పర్సన్ పంపిణీ చేశారు. 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను మంత్రి అందజేశారు.కార్యక్రమానికి ముందు మంత్రి, టి జి ఐ ఐ సి చైర్‌పర్సన్ వివిధ శాఖలు ఏర్పాటు చేసిన ప్రదర్శన స్టాళ్లను సందర్శించి వ్యవసాయ, ఉద్యాన శాఖలు ప్రదర్శించిన ఆయిల్ ఫామ్ మొక్కలు, డ్రోన్ సాంకేతికత తదితరాలను పరిశీలించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. వివిధ శాఖలు అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై డాక్యుమెంటరీలను ప్రదర్శించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, సి.డి.సి చైర్మన్ రామ్‌రెడ్డి, ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ ఎం.ఏ. ఫహీమ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రభు, అదనపు కలెక్టర్ పాండు, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ , ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కెటీఆర్ నాగర్ కి మహర్దశ..1 కోటి

## 50 లక్షల తో అభివృద్ధి పనులు ప్రారంభం

### అభివృద్ధి పనులను పర్యవేక్షించిన పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ నియోజకవర్గం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా ఉప్పల్ డివిజన్ లో అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఉప్పల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. అందులో భాగంగానే శుక్రవారం పరమేశ్వర్ రెడ్డి , కెటిఆర్ నాగర్ లో విస్తృతంగా పర్యటించారు. ఉప్పల్ డివిజన్ కే టీ అర్ నాగర్ లో 1 కోటి 50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం పనులు, కాలనీ వాసులతో కలిసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రెసిడెంట్ హనుమంత్ రెడ్డి ,జనార్ధన్ రెడ్డి , వైస్ ప్రెసిడెంట్ పి నరసింహ, కాంతారావు ,నగేష్ , శేఖర్, బాలు ,తిక్క రెడ్డి, శ్రీనివాస్, చందు, రాధ రేణుక పద్మ శారద ,వెంకటమ్మ: రేష్మ ,రజియా,ఉపేందర్ రెడ్డి,రత్న రెడ్డి,సత్తిరెడ్డి, రఘు, అలీం, సందీప్, భాస్కర్,శ్రీనివాస్. తదితరులు పాల్గొన్నారు .



# కీసర సర్కిల్ డి సి వసంత అద్వర్యం లో

## జవహర్ నాగర్ లో ఫ్రై డే డ్రై డే కార్యక్రమం..







**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ ఆదేశాలమేరకు కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ వసంత ఆధ్వర్యంలో శుక్రవారం ఎంటమాలజీ విభాగం వారు దోమల నివారణ అవగాహన (ఫ్రైడే-డ్రైడే) కార్యక్రమం లోకీసర సర్కిల్ జవహర్ నగర్ డివిజన్ అంబేద్కర్ నాగర్ లో దోమకాటు వ్యాధులపై అవగాహన (దోమ పుట్టకుండా దోమ కుట్టకుండా) కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏఈ భాస్కర్, వార్డ్ ఎంటమాలజీ సూపర్వైజర్లు , శ్రీనివాస్, స్వామి. మరియు కాలనీ అసోసియేషన్ సభ్యులు,ఎంటమాలజీ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# కార్పొరేట్ చట్టాల కమిటీ సభ్యులుగా

## చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి..



**శంకర్పల్లి వాస్తవ తెలంగాణ న్యూస్;** కార్పొరేట్ చట్టాల సవరణ బిల్లు జాయింట్ పార్లమెంటరీ కమిటీ సభ్యులుగా చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి నియమితులయ్యారు. జాతీయస్థాయి కీలక కమిటీలో ఎంపీ సభ్యులుగా ఉండడం చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గం గర్వకారణమని బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కౌన్సిల్ బసగళ్ల రాములు గౌడ్ పేర్కొన్నారు. ఆర్థిక వ్యవస్థకు సంబంధించిన బిల్లుపై ఆయన సేవలు శుభ పరిణామమని కొనియాడారు.

# కీసర సర్కిల్ లో సెన్సెస్ సర్వే లో

## జోనల్ కమిషనర్, డిసి వసంత..




**కీసర మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కీసర మండలం శుక్రవారం రోజు సెన్సస్ లో భాగముగా వికలాంగుల కాలనీ యందు సెన్సస్ సర్వే ని మల్కాజ్గిరి జోనల్ కమీషనర్ సందర్శించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో డిప్యూటి కమీషనర్ ఎన్ వసంత , కో ఆర్డినేటర్ డి ఇ మాధవ చారి , ఏ ఎం సి లు శ్రవణ్, గంగన్న, మధు సూదన్ మరియు ఏ ఇ అనిల్ మరియు అఖిల్ ,మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది అని కీసర సర్కిల్ అధికారులు తెలిపారు.

# సాయిబాబా కాలనీ లో కుళ్ళిన మృతదేహం..

## ఇంటి ఓనర్ అశోక్ ఫిర్యాదు మేరకు కేస్ నమోదు..



**కాప్రా మండలం వాస్తవ తెలంగాణ న్యూస్/** మేడ్చల్ జిల్లా కాప్ర మండలం జవహర్ నాగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో 22.05.2026 తేదీన మధ్యాహ్నం సుమారు 12:35 గంటల సమయంలో అంబేద్కర్ నగర్‌లోని దొండతోట సమీపంలోని సాయిబాబా కాలనీలో ఉన్న ఒక ఇంటి నుండి దుర్వాసన వస్తోందని సమాచారం అందింది. అనంతరం మా సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని ఇంటిని పరిశీలించగా, అక్కడ ఒక పురుషుని కుళ్లిపోయిన మృతదేహం కనిపించింది. తదుపరి క్లూస్ టీమ్‌ను పిలిపించగా, వారి పరిశీలనలో మృతుడు చెక్క కర్రతో కొట్టిన గాయాల కారణంగా మరణించినట్లు తెలిసింది. అనంతరం మృతుని వివరాలు క్రింది విధంగా గుర్తించబడినవి: అనిల్ కుమార్, తండ్రి పేరు అనంత్ లాల్, వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: పెయింటింగ్ కాంట్రాక్టర్, నివాసం: సాయిబాబా కాలనీ, దొండతోట సమీపం, అంబేద్కర్ నగర్, కాప్రా, స్వస్థలం: గోరఖ్‌పూర్, ఉత్తరప్రదేశ్.ఇంటి యజమాని అశోక్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట



**పటాన్ చెరు వాస్తవ తెలంగాణ న్యూస్** పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి బండలగూడ జిఎంఆర్ మార్గ్ లో నూతన చర్చి ప్రారంభం. నియోజకవర్గంలోని క్రిస్టియన్ల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. జెపి కాలనీ డివిజన్ పరిధిలోని బండలగూడ జిఎంఆర్ మార్గ్ లో నూతనంగా నిర్మించిన చర్చిని శుక్రవారం ఎంఎల్ఏ జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలలో భక్తి భావం పెంపొందించడంలో చర్చిల నిర్మాణాలు దోహదపడతాయని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు మానవాళికి ప్రేమ, దయ, క్షమాపణ మరియు నిస్వార్థ సేవలను నేర్పుతున్నాయని తెలిపారు. సొంత నిధులతో నియోజకవర్గం వ్యాప్తంగా 30 పైగా చర్చిలు నిర్మించి ఇవ్వడం జరిగిందని గుర్తు



చేశారు. నూతన చర్చి నిర్మాణానికి సైతం ప్రభుత్వంతో చర్చించి భూమిని కేటాయించడం జరిగిందని తెలిపారు. చర్చి అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, చర్చి ఫాదర్ ఆంద్రూస్, తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో వినూత్న మార్గదర్శన కార్యక్రమం

**వటాన్ చెరు వాన్తవ తెలంగాణ న్యూన్** విద్యార్థుల సాధికారతే లక్ష్యంగా ప్రారంభించిన టీఎంసీజీ డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ అర్థవంతమైన మార్గదర్శనం, సలహాల ద్వారా విద్యార్థులకు సాధికారత కల్పించే లక్ష్యంతో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ఒక వినూత్న విద్యార్థి మార్గదర్శన కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. గీతం వృత్తిపరమైన సలహాల కేంద్రంలోని శిక్షణ, మార్గదర్శకత్వం, వృత్తిపరమైన సలహాలు (టీఎంసీజీ) డైరెక్టర్ డాక్టర్ రోజీనా మాథ్యూ దీనికోసం ఓ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. విద్యార్థులు తమ విద్య, వృత్తి, వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన ఆందోళనలను పరిష్కరించుకోవడంలో సహాయ పడటానికి 'టాక్ టైమ్' పేరుతో ఒక ప్రత్యేకమైన ముఖాముఖి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా, డాక్టర్ మాథ్యూ 2026 మే 11 నుంచి డిసెంబరు 31 మధ్య కాలంలో, ప్రతిరోజూ సాయంత్రం 4.00 నుంచి 5.30 గంటల వరకు సమయాన్ని కేటాయిస్తున్నారు. ఈ సమయంలో విద్యార్థులకు 15 నిమిషాల చొప్పున వ్యక్తిగత సంభాషణకు (నేరుగా మాట్లాడటం) ఆమె అవకాశం కల్పిస్తున్నారు.

శని, ఆదివారాలు మినహా, మిగిలిన అన్ని పనిదినాలలో ఈ సెషన్లు అందుబాటులోఉంటున్నాయి. నైపుణ్యాభివృద్ధి–పరిశ్రమ సంసిద్ధత, వృత్తి మార్గదర్శనం–మార్గాలు, మార్గదర్శకత్వం–వృత్తిపరమైన అభివృద్ధి, అభిప్రాయాలు–ఆందోళనలకు సంబంధించిన విషయాలను చర్చించడానికి విద్యార్థులకు సౌకర్యవంతమైన, బహిరంగ వేదికను అందించేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. ఈ కార్యక్రమం విద్యార్థులను తమ ఆలోచనలను స్వేచ్ఛగా వ్యక్తపరచడానికి, సందేహాలను నివృత్తి చేసుకోవడానికి మార్గనిర్దేశం కోరడానికి, సహాయక వాతావరణంలో నిర్మాణాత్మక సలహాలను పొందడాన్ని ప్రోత్సహిస్తోంది. ఈ కార్యక్రమం యొక్క ఉద్దేశాన్ని డాక్టర్ రోజీనా మాథ్యూ వివరిస్తూ, విద్యార్థులు తమ ఆలోచనలను బహిరంగంగా పంచుకోవడానికి, ముఖ్యమైన నిర్ణయాలపై స్పష్టత పొందడానికి, వ్యక్తపరచడానికి సంకోచించిన ఆలోచనలను చర్చించడానికి, వారి విద్యా, వృత్తిపరమైన ఎదుగుదలను ప్రభావితం చేసే సవాళ్లపై కొత్త దృక్కోణాలను పొందడానికి వీలుగా నిజమైన, అర్థవంతమైన సంభాషణలను సృష్టించడం ఈ టాక్ టైమ్ కార్యక్రమ ఉద్దేశ్యమని చెప్పారు. స్లాట్ల సంఖ్య పరిమితంగా ఉన్నందున, విద్యార్థులు తమ వంతుగా సమయాన్ని పొందేటప్పుడు స్పష్టమైన చర్చాంశాలతో సిద్ధంగా రావాలని, అవకాశాన్ని బాధ్యతాయుతంగా ఉపయోగించుకోవాలని, సార్థకమైన సంభాషణను చేయాలని ఆమె స్పష్టీకరించారు. విద్యార్థులతో తాను పంచుకున్న క్యూఆర్ కోడ్ లేదా వెబ్ లింక్ ద్వారా అపాయింట్ మెంట్లను రిజర్వు చేసుకోవాలని డాక్టర్ రోజీనా సూచించారు.



